తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ | శనివారం | 07 - 03 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజీలు : 3

# ప్రభుత్వ సేవలను..
# ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యం

## మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య

- అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలి
- మోత్కూరులో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం




ప్రజావారధి/మోత్కూరు

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యమని, ప్రభుత్వం అందుకోసమే ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం చేపట్టిందని మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని 6వ వార్డులో ఆమె ప్రారంభించారు. ఇందిరానగర్ కాలనీలో ప్రజలు, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చైర్మన్ స్వప్నసోమనర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. పట్టణంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలన్నారు. వేసవిలో ముఖ్యంగా ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని, వార్డుల్లో ఎక్కడైనా సమస్య తలెత్తితే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని, వార్డుల్లో నెలకొన్న సమస్యలను కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పరిష్కరించేలా చూడాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై అవగాహనతో పాటు అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కమిషనర్ కె.సతీష్ కుమార్, కౌన్సిలర్లు కుర్మిళ్ల ప్రమీల, సుల్తాన్ స్వామి, కొండ శోభ, మొగుళ్ల అనురాధ, గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య, బీసు శ్రీకాంత్, నల్ల మధు, కారుపోతుల వెంకన్న, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మోత్కూరు మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూర్ మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన గడ్డం స్వప్నసోమనర్సయ్యను శుక్రవారం మోత్కూరు మార్కెట్ పాలకవర్గం ఘనంగా సన్మానించింది. శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లు ఎండి.సమీర్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పోచం జగన్, సోమ వెంకన్న, బుస్స రవి, బాలెంల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామలింగేశ్వరస్వామి రథోత్సవం



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో జరుగుతున్న శ్రీ రామలింగేశ్వరస్వామి కళ్యాణోత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారి రథోత్సవం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన రథంపై పార్వతీ సమేతుడైన రామలింగేశ్వరస్వామిని ప్రతిష్టించి భక్తుల భజనల నడుమ శివనామస్మరణ చేస్తూ పట్టణ పురవీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. మహిళలు మంగళ హారతులు పట్టి టెంకాయలు కొట్టారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. రథోత్సవంలో భక్తులు భారీగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు, ఆలయ కమిటీ సభ్యులు బుర్ర యాదయ్య, బయ్యని రాజు, ఉయ్యాల అంజయ్య, బుర్ర కృష్ణ, గుండు శ్రీను, మందుల సురేష్, బుర్ర నర్సయ్య, భిక్షపతి, జెనిగల శ్రీను, బిల్లపాటి మహేందర్ రెడ్డి, శివ, బోయిని వెంకన్న, సంతోష్, వంగాల బాబు, పాలోజు శేఖర్‌చారి, బందెల రవి, పోచం అంజయ్య, తొట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు. -ప్రజావారధి/మోత్కూరు

తెలంగాణ
ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



# ముస్లింలకు మున్సిపల్ వైస్ చైర్మన్ ఇఫ్తార్ విందు





ప్రజావారధి/మోత్కూరు

రంజాన్ మాసం సందర్భంగా మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడిబజార్‌లోని జామ మసీదులో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ వెంకన్న మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఆనందంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం వైస్ చైర్మన్ వెంకన్నను మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్అలీ, ఖాజా, జానీ, మజీద్, జమాల్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా స్వామివారి ఊరేగింపు నిర్వహించాలి



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో జరుగుతున్న శ్రీ రామలింగేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే స్వామివారి ఊరేగింపును పట్టణంలోని అన్ని వాడల్లో నిర్వహించాలని బీసీ, ఎస్సీ నాయకులు కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా నిర్వహించే స్వామివారి ఊరేగింపును గత కొన్నేండ్లుగా పట్టణ ప్రధాన రహదారితో పాటు కొన్ని వీధులకే పరిమితం చేస్తున్నారని, అన్ని వీధుల్లోకి స్వామివారు వెళితే భక్తులు దర్శించుకుంటారన్నారు. ముఖ్యంగా హరిజన కాలనీ అయిన గాంధీ నగర్‌లో కూడా స్వామివారి ఊరేగింపు నిర్వహించాలని, అక్కడకు దేవుడు రాకపోవడంతో కాలనీవాసులు దేవుని దర్శనానికి నోచుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చిన విరాళాలు, ఖర్చుల వివరాలను ఉత్సవాలు ముగిసిన వెంటనే ప్రజలకు దేవస్థాన కమిటీ తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ, ఎస్సీ నాయకులు పోచం సోమయ్య, ఎడ్ల నరేష్, కందుకూరి ప్రకాష్, గుమ్మిడెల్లి పరుశు రాములు, అన్నెపు సత్యనారాయణ, అన్నెపు భాస్కర్ పాల్గొన్నారు.